GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 20-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మండుతున్న ఎండలు వాహనాలకు మంటలు

## నీడలో పార్కింగ్‌తోనే రక్షణ సాధ్యం | ముందస్తు జాగ్రత్తతోనే ప్రమాదాల నియంత్రణ

రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. పగటివేళ బయటకు వెళ్లడానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో మనుషులే కాకుండా వాహనాలు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల మండల కేంద్రంలో ద్విచక్రవాహనానికి హఠాత్తుగా మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాహనాల ఇంజన్, ఇతర బాగాలపై ఒత్తిడి పెరుగుతుంది. చిన్న లోపం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే పరిస్థితి నెలకొంది. వేసవిలో వాహన వినియోగంపై ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

2లో

# కుళ్లిన మాంసంతో మటన్ కీమా

తెలుగు మీడియా రెస్టారెంట్ నిర్వాకం
అదనపు డీసీపీకి చేదు అనుభవం

2లో



# గడ్డం వెంకటస్వామి కళావతి దంపతుల జ్ఞాపకార్థం పెరుగన్నం మజ్జిగ పంపిణీ

**కాంగ్రెస్ నాయకులు బండి సదానందం**



**మందమర్రి టౌన్ క్రైఏప్రిల్ 19 క్రైమ్ మిర్రర్ :** మందమర్రి పాత బస్టాండ్ లో గడ్డం వెంకటస్వామి (కాకా) కళావతి గార్ల జ్ఞాపకార్థంగా పెరుగు అన్నం,మజ్జిగ అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా ఎస్సై నరేష్ ,మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూప్రతి ఆదివారం పెరుగన్నం, బుధవారం మాజిక జూన్ చివరి వారం వరకు పంపిణీ చేస్తామన్నారు. అలాగే ప్రతిరోజు చల్లటి మంచినీరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ అమలుకై యువత పోరాటాలకు సిద్ధం కావాలి

- గంజాయి ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి
- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మధోజ్జు శ్రవణ్ లు పిలుపు
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ మహాసభలలో యువత పాల్గొనండి
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ గ్రామ శాఖ మహాసభలు నూతన కమిటీల ఎన్నిక.



6లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సత్యనారాయణ యాదవ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు. సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది. హామీని మీ అందరి సహకారంతో నెరవేర్చినందుకు నాకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలోని మన మహిళా సంఘాలకు కొనుగోలు మరియు కేంద్రం బాధ్యత వారికి ఒప్పజెప్పడం జరిగింది. ఈ కొనుగోలు కేంద్రం మన గ్రామానికి వచ్చిన సందర్భంగా రైతులు చాలా ఆనందంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెట్టు లలిత మరియు వార్డు మెంబర్లు మరియు రైతులు మహిళా సంఘాలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మండుతున్న ఎండలు.. వాహనాలకు మంటలు

వేసవిలో వాహనాల ఇంజన్‌లు వేగంగా వేడుక్కుతుంటాయి. అధిక వేడి కారణంగా అయిల్, ఇంధన వ్యవస్థల్లో లోపాలు తలెత్తే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ లీకేజీలు ఉంటే మంటలు చెలరేగే ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రయాణ సమయంలో ఢీకొన్న ఘటనల్లో కూడా ఇంధన లీకేజీ వల్ల అగ్నిప్రమాదం సంభవిస్తుంది. కొన్ని సందర్భాల్లో నిలిపి ఉంచిన వాహనాల్లోనే ఆకస్మికంగా మంటలు అంటుకుంటున్నాయి. ఈ పరిణామాలు వాహనదారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంజన్ స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. వాహనాల్లో నాణ్యతలేని వైరింగ్ వాడటం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతుంది. వైర్లు దెబ్బతినడం, ఒకదానికికొకటి తగలడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంది. అదనంగా ఫాగ్ లైట్స్, మొబైల్ చార్జర్లు, డెకరేషన్ లైట్లు అమర్చడంవల్ల వైరింగ్‌పై లోడ్ పెరుగుతుంది. ముఖ్యంగా పాత వాహనాల్లో ఈసమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. గ్యాస్ కిట్లు అమర్చిన వాహనాల్లో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే లీకేజీతో ప్రమాదం సంభవించవచ్చు. ఈ విషయాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. నాణ్యమైన భాగాలను మాత్రమే వినియోగించడం అవసరం. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరిగింది. వేసవిలో ఈవీ వాహనాలు త్వరగా వేడెక్కే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చార్జింగ్ సమయంలో దీర్ఘప్రయాణాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. బ్యాటరీలు అధిక ఉష్ణోగ్రతలకు లోనైతే ప్రమాదాలు సంభవించే అవకాశంఉంది. కాబట్టి వాహనాలను నీడలో నిలిపి ఉంచడం మంచిది. గుర్తింపు పొందిన సర్వీస్ సెంటర్లలోనే మరమ్మతులు చేయించుకోవాలి. ఈవీ వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అనేక మంది వాహనాల్లో ట్యాంక్ నిండా ఇంధనం నింపిస్తారు. అందులో పెట్రోల్, డీజిల్, హైడ్రోకార్బన్ సమ్మేళనాలు ఉంటాయి. ఎండాకాలంలో ఫుల్‌ట్యాంక్ చేయిస్తే వేడికి ట్యాంక్‌లో రసాయన చర్యలతో గ్యాస్‌ఫాం అయి మంటలు వచ్చే అవకాశం ఉంది. 1-2 లీటర్ల ఇంధనాన్ని నింపించటం ఉత్తమం.

# కుళ్లిన మాంసంతో మటన్ కీమా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సెలవు రోజున స్పెషల్ ఐటమ్స్ రుచి చూద్దామని ఆన్‌లైన్‌లో మటన్ కీమా ఆర్డర్ చేసిన పోలీసు అధికారికి చేదు అనుభవం ఎదురైంది. పార్సిల్‌లో కుళ్లిన మాంసంతో తయారు చేసిన వంటకాలు రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితేడ జూబ్లీహిల్స్ రోడ్ నం.46లోని తెలుగుమీడియం రెస్టారెంట్‌లో ఆన్‌లైన్ ద్వారా అదనపు డీసీపీ ముత్యంరెడ్డి మటన్ కీమాతో పాటు కొన్ని వస్తువులు ఆర్డర్ చేశారు. పార్శిల్ తెరిచి చూడగా, మటన్ కీమా కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు. దీంతో షాక్‌కు గురైన ఆ అధికారి వెంటనే జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే హోటల్‌కు చేరుకొని ఆహార పదార్థాలను పరిశీలించారు. కుళ్లిన కీమాతో సహా మిగతా అన్ని ఐటమ్స్‌ను స్వాధీనం చేసుకొని శాంపిల్స్ సేకరించారు. ఈ శాంపిల్స్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులకు పంపించి పరీక్షలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని చెప్పారు.

## కాసుబాగు భూ బాధితులకు అండగా నిలబడతా : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్గుల్ ప్రాంతంలో కాసుబాగు (శివరాజ్ బహదూర్) భూముల విషయంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న పోరాటానికి అండగా నిలబడతానన్న మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి . కాసుబాగు భూముల్లో రైతులతో సహా పర్యటించి అక్కడ ఎండిన పంటలను, వ్యవసాయం కోసం ఉపయోగించిన బోర్లను, లోపల ఉన్న కుంటను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఈ అంశం ప్రస్తావనకు రాగా, అనంతరం దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ భూములను స్పష్టంగా ప్రభుత్వ భూములుగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ వివాదంపై కోర్టులు కూడా స్పష్టత ఇచ్చినట్టు, హైకోర్ట్ సింగిల్ బెంచ్, డబుల్ బెంచ్ రెండూ ఈ భూములు ప్రభుత్వానికి చెందినవేనని చెప్పినప్పటికీ, ప్రస్తుతం సుప్రీం కోర్టులో కేసు కొనసాగుతుందని, ప్రభుత్వం, కోర్టులు చెబుతున్న, ఇక్కడ ప్రైవేట్ వాళ్లు ఎవరు, ఎవరి అండతో రైతులను భయపెడుతున్నారంటూ ప్రశ్నిస్తూ, సుమారు 375 ఎకరాల భూమి, 600కి పైగా రైతు కుటుంబాలు ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్నాయని, ప్రతి కుటుంబం 1 నుంచి 3 ఎకరాల వరకు సాగు చేసుకుంటున్నాయని, రైతులను వారి భూముల్లోకి వెళ్లనివ్వకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేసి అడ్డుకోవడం తీవ్ర అన్యాయమని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, మంత్రులు, కలెక్టర్ కూడా ఇవి ప్రభుత్వ భూములేనని చెబుతున్నప్పటికీ, ఇప్పటికీ చర్యలు లేకపోవడం ఆశ్చర్యకరమని, అక్రమంగా వేసిన రేకులను వెంటనే తొలగించి, రైతులకు తమ భూముల్లో వ్యవసాయం చేసుకునేందుకు తక్షణమే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇంకో నెలలో వర్షాకాలం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో రైతులను అడ్డుకోవడం అంటే వారి జీవనాధారాన్ని దెబ్బతీయడమే అని, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం అయితే వెంటనే స్పందించాలని, రైతుల పక్షాన నిలబడాలని లేదంటే రైతుల కోసం వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, కాసుబాగు భూ బాధితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# రెడ్డిబావి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్,ఏప్రిల్ 19, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, రెడ్డిబావి గ్రామంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతులు మీదుగా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఈవో ముత్యాల నాగరాజు,జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పిసాటి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నందగిరి పరమేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని సన్మానించిన జర్పుల దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ నాయక్ ఆదివారం ఘనంగా సన్మానించారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా వెళ్తున్న మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ రెండున్నర సంవత్సరాల పాలనాలో అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసిగిపోయారని, రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని అందుకుగాను ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. అలాగే కడ్తాల్ మండలంలో దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో పాటు మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు, శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రాజేందర్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**



**చౌటుప్పల్,ఏప్రిల్ 19, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, మందోళ్ల గూడెం, ఎస్ లింగోటం, నేలపట్ల గ్రామాలలో ఆదివారం చౌటుప్పల్ పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతులు మీదుగా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2,389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, గ్రామ సర్పంచులు తంగెళ్ల వెంకటేష్, భీమిడి ప్రదీప్ జీ , గంగాపురం వసంత నాగేష్ గౌడ్, ఉపసర్పంచ్లు సర్కంటి శ్రీధర్ రెడ్డి, బాతరాజు ధనుంజయ, ఏఎంసీ డైరెక్టర్స్ పబ్బు శ్రీకాంత్, చప్పిడి సంజీవరెడ్డి, బోయ వెంకట్, అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్, ఎస్కే షరీఫ్, ఏ ఈ ఓ లు శంకర్, శ్రావ్య, వార్డు మెంబర్లు, మాజీ ఎంపిటిసి బూర్గు కృష్ణారెడ్డి, సిహెచ్ వెంకటేశం, సింగిల్ వైస్ చైర్మన్ చెనగొని అంజయ్య గౌడ్, డైరెక్టర్ పద్ధతి వెంకటయ్య,కార్యదర్శి వై రమేష్,రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలు

**పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: డిఇఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన టాజ పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నట్లు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 27వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా మండలం విద్యాధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులు కనీసం పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారికి ప్రవేశం ఉండదని డిఇఓ స్పష్టం చేశారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ కేంద్రాల్లో మొత్తం 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని, పరీక్షలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు డిఇఓ తెలిపారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా ఓపెన్ స్కూల్ టాజ పరీక్షలకు మొత్తం 492 మంది విద్యార్థులు



హాజరుకానుండగా, ఇంటర్మీడియట్ పరీక్షలకు 1097 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరందరికీ హాల్ టికెట్లు ఇప్పటికే జారీ చేయబడినట్లు, విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్తో పాటు గుర్తింపు కార్డును తీసుకురావాలని డిఇఓ సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లకు అనుమతి లేదని, ఆయన స్పష్టం చేశారు. అలాగే కాపీ కేసులను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించామని, అవసరమైతే వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి ఈ ఓ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, సమయపాలన పాటించాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని హెచ్చరించారు. మొత్తానికి నాగర్ కర్నూల్ జిల్లాలో టాటా పరీక్షలు సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అన్ని విధాలుగా సిద్ధమైందని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.

# జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** స్థానిక జూబ్లీ క్లబ్ దగ్గర జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆదివారం నాడు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో తీసుకువచ్చి పేద ప్రజలకు ఖమ్మం నగర ప్రజలకు సహాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జూబ్లీ క్లబ్ సెక్రటరీ మోత్కూరు నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ గంగిశెట్టి వెంకటేశ్వర్లు ఈసీ మెంబర్స్ వేములపల్లి శ్రీకాంత్ కోట్ల ప్రభాకర్ ఏపూరి రామచంద్రరావు జూబ్లీ క్లబ్ ఆఫీసర్స్ సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ "దగా"పై ధ్వజమెత్తిన బీఆర్ఎస్

- ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి : గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ పార్టీ సూరారం గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ అన్నారు. ఆదివారం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆకుల శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, రెండున్నరేళ్లు కావస్తున్నా పూర్తిగా అమలు చేయడం లేదని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన రక్షణ కల్పించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ మాట్లాడుతూ బడ్జెట్‌లో పథకాలకు నిధులు కేటాయించినా, ఖర్చు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, 'అభయహస్తం' కాస్తా 'రిక్త హస్తం' (ఖాళీ చేయి) అయ్యిందని, మహిళలకు నెలకు రూ.2,500, యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలు కాలేదని, 2 లక్షల ఉద్యోగాల హామీ గాలిలో కలిసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రత్న లచ్చిరెడ్డి, యువ నాయకులు దేవులపల్లి కేశవ్, పంతంగి సాయి, మరియూ తదితరులు పాల్గొన్నారు.


# కల్వకుర్తిలో వీధి కుక్కల స్వైర విహారం

- పట్టించుకోని అధికారులు పాలకులు
- కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి ఒంటరిగా వెళు న్న వారిపై ఒకసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కుక్కల దాడిలో రెండేళ్ల బాబు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వీధి శునకాల స్వైర విహారం ప్రజల్లో తీవ్ర భయాందోళనలకు గురిచేస్తుంది. ఈ ఘటనతో మున్సిపాలిటీ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 22వార్డుల కౌన్సిలర్లు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం గాయపడిన బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితి పై ఆందోళన వ్యక్తమవుతోంది.

# కవిత రాజకీయ ప్రస్థానం దిగ్విజయం కావాలని ఉమామహేశ్వరంలో పూజలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కవిత ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజల ఆశీస్సులతో ప్రజాదరణ పొందాలని కోరుతూ, శ్రీశైలానికి ఉత్తర ద్వారంగా భాసించే ప్రసిద్ధ శైవక్షేత్రం నాగర్‌కర్నూల్ జిల్లా నలమల్ల పర్వతశ్రేణులలో ని ఉమా మహేశ్వరంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారిని దర్శించుకుని, కవిత చేపట్టబోయే ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో నవ శకానికి నాంది పలకాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని విశ్వవ్యాప్తం చేసిన కవిత ఇప్పుడు ప్రజల పక్షాన పోరాడేందుకు రాజకీయాల్లోకి రావడం హర్షించదగ్గ పరిణామం. అమె అడుగులు ప్రజల కోసం అమే ఆరాటం ప్రజాసేవ కోసం అమే ఆశయం రాష్ట్ర అభివృద్ధి కొసమని, ఈనెల 25న మేడ్చల్ లోని శ్రీ అద్వయ కన్వెన్షన్ (మునీరాబాద్) వేదికగా జరగబోయే పార్టీ ప్రకటన ఒక చారిత్రక ఘట్టం కాబోతోంది. ఈ నూతన పార్టీకి ప్రజల మద్దతు మెండుగా ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ పార్టీ ముందుకు సాగాలని వారు ఉమామహేశ్వరుని వేడుకున్నాము. తెలంగాణ భవిష్యత్తు కోసం కవిత వేయబోయే ఈ ముందడుగును స్వాగతిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు ఈ మహాత్కార్యంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

- ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి,కార్మికులపై పనిభారాలు పెంచి ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల ను పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యు ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు.ఆదివారం ఉదయం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర కార్మిక ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని 2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ 2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు సమ్మె డిమాండ్లను పరిష్కరించి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు వ్యాపారులు విద్యార్థులు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగానే సమ్మె లోకి నెట్టి వేయబడ్డామన్నారు వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడుతూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్ నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆరూరి శీను, మల్లం మహేష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించి మాట్లాడారు.రైతులకు అవసరం ఐన తార్పాలు పట్టాలను, మంచినీటి వసతి, టెంట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు సుర్కంటి మోహన్ రెడ్డి, వార్డు మెంబర్ నాతి కిరణ్,ఆడపు రమేష్,కందాటి యాదిరెడ్డి పోలగోని శివ,అరురి శంకరయ్య,అరూరి రామచంద్రం, దేవరపల్లి జంగారెడ్డి,దేశగోని మల్లేశం తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాదాలకు గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

**అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్‌పేట్ పరిధిలో రోడ్లు ఇరుకుగా ఉండటం వల్ల గత కొన్నేళ్లుగా ఎన్ని ఘోర ప్రమాదాలు జరిగాయో, ఎంతమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారో మీకు తెలియదా అంటూ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ప్రశ్నించిన ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉండి రోడ్ల విస్తరణ గురించి ఎందుకు పట్టించుకోలేదని, ప్రజల ప్రాణాల కంటే మీకు అక్రమ కట్టడాలే ముఖ్యమా అంటూ, అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని, రోడ్డు విస్తరణ అనేది ప్రజల ప్రాణాలను కాపాడటానికి, ట్రాఫిక్ సమస్యలను తీర్చడానికి చేస్తున్న పనిని నాడు మీ హయాంలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, నేడు జరుగుతున్న అభివృద్ధి పనులపై రాజకీయం చేయడం మీ స్థాయికి తగదని, అక్రమ కట్టడాల వల్ల జరిగే ప్రమాదాలకు బాధ్యత వహించాల్సింది పోయి, ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటని, కమీషన్ల కోసం కళ్లు మూసుకుని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన చరిత్ర మీదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను అడ్డుకోవడం మానుకోవాలని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు .

# ప్రజలకు అందుబాటులోకి అత్యాధునిక గ్యాస్ట్రో సేవలు

**ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ నందు అత్యాధునిక వసతులతో నూతనంగా ఏర్పాటు చేసిన "ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్" ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఖమ్మం నగరం వైద్య రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు గ్యాస్ట్రో సమస్యలతో బాధపడే రోగులకు ఈ హాస్పిటల్ ఒక వరమని అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో నాణ్యమైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమల రావు మహమ్మద్ రఫీ మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవ జ్యోతులు పూలే,అంబేద్కర్

**ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. అబ్బాస్**



**నల్గొండ, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్):** భారతదేశంలో దశాబ్దాలుగా నాటుకుపోయిన అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక దోపిడీ వంటి అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జ్ఞానజ్యోతులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ కొనియాడారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన "పూలేఅంబేద్కర్ జనజాతర" సభ కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ, పూలే, అంబేద్కర్ భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం స్థాపనకు శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం పోరాడిన మహనీయులు అన్నారు. పూలే విద్యను సామాజిక విముక్తి సాధనంగా భావించి అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేయగా, అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని సంస్థాగతంగా స్థాపించారన్నారు. ఈ ఇద్దరి ఆలోచనల్లో మానవతావాదం, కులవివక్ష వ్యతిరేక సిద్ధాంతం కీలక స్థానాన్ని పొందాయని తెలిపారు. పూలే సామాజిక సంస్కరణలను ప్రజల్లో చైతన్యంతో ముందుకు తీసుకెళ్లగా, అంబేద్కర్ చట్టబద్ధ మార్గాల ద్వారా హక్కులను స్థిరపరిచారని పేర్కొన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ, అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పూలే, అంబేద్కర్ అక్షరాలను ఆయుధంగా ఎంచుకుని పోరాడారని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మౌలిక హక్కులు సామాజిక విప్లవానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ముఖ్యంగా సమానత్వ హక్కు, వివక్షత నిషేధం, ఉద్యోగాలలో సమాన అవకాశాలు, అణచివేతకు వ్యతిరేక రక్షణలు సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే సమాన సమాజ నిర్మాణం సాధ్యమని పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహ మాట్లాడుతూ, పూలేఅంబేద్కర్ ప్రతిపాదించిన మానవ గౌరవం, సమానత్వ దృక్పథం భారత సమాజానికి శాశ్వత మార్గదర్శకమని అన్నారు. ప్రతి మనిషి పుట్టుకతోనే సమాన హక్కులు, గౌరవం కలిగి ఉండాలని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. కులాధారిత అసమానతలను నిర్మూలించడం సమాజ అభివృద్ధికి అత్యవసరమని తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, భూహక్కులు, ఇళ్ల స్థలాలు, స్మశాన వాటికల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. కులాంతర వివాహితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వారికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలోమాదిగలకు 11% రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి డా.పిడమర్తి రవి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి వివరాల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్ద జనాభాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అందులో దాదాపు 37 లక్షల జనాభాని ప్రభుత్వం వివరాలు చెప్పింది అది 10.4% గా ఉంది కానీ తెలంగాణ రాష్ట్రంలో 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలి కానీ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మాదిగల ఐదు మంది మాత్రమే ఉన్నారు ఎంపీలు ఒకరు లేరు ఎమ్మెల్సీ ఒకరు లేరు నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడు ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయింది కాబట్టి మాదిగలకు ఇకనుంచి ఇచ్చే ఏ నియమకాలువైన 11% వచ్చినట్టుగా చేయాలని ప్రభుత్వం అదేవిధంగా గతంలో ఉన్నటువంటి నియమాలను నియమకాలు అయిపోతే అందులో కూడా 11 శాతం వచ్చినట్టుగా ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నా రానున్న నామినేటెడ్ పోస్టులలో జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం అన్నారు .మధిర మా మాదిగల ఆత్మ గౌరవం టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణన చేయించి ఆ యొక్క నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలంద రికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఖమ్మం జిల్లాలో రెండు లక్షల మంది పైగా ఉన్న అతిపెద్ద కులం గా ఉన్నది జిల్లా లో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01% సత్తుపల్లి మాల సామాజిక చెందిన వారి ఎమ్మెల్యేగా ఉన్నారు జిల్లాల్లో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారు మధిర అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అత్యధిక మాదిగలు 60 వేలమంది వరకు ఉన్నారు అటువంటి చోట కూడా మాదిగ కనీసం మాల గాని ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారు దీనిపై గౌరవనీయులు లీడర్ ఆఫ్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వాస్తవాలు తెలియజేస్తాం మధిర నియోజకవర్గం మాదిగల ఆత్మగౌరవం మధిర ఈసారి కచ్చితంగా సాధించి తీరుతాము అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను కూడా సాధించి మాదిగలకే సీటు సాధించి తీరుతాం జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్ష అనే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారు అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడం అనేది అత్యంత దురదృష్టకరం కాబట్టి మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయవలసిందిగా అదేవిధంగా అదేవిధంగా ఖమ్మం జిల్లాలో మాదిగల ఓట్లతో గెలిచిన మంత్రులు శాసనసభ్యులు ఖమ్మం జిల్లా మాదిగలు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రి కి పిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే మాదిగలకు న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయగలరని కోరుతున్నాం అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారు వారికి కూడా ఎంతో అన్యాయం జరిగినది కాబట్టి రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు ఖమ్మం లోక్ సభ సీట్లు బీసీ వర్గాల కు కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య కనకం మైసయ్య కోటమర్తి భాస్కర్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొాల రాకేష్ జిల్లా విజయకుమార్ మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాకర్ ను కలిసిన షాబుద్దీన్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎన్ ఎస్ యూ ఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాకర్ ను ఆదివారం యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుని హోదాలో మొదటిసారి హైదరాబాద్కు వచ్చిన వినోద్ జాకర్ ను కలిసి శాలువాతో సన్మానించారు.

## ఏనుగు నరసింహారెడ్డి కి పౌర సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల కేంద్రంలో గల ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సాహితీవేత్త మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్ హోదా పొందిన సందర్భంగా పౌర సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష అంటే తక్కువ ఎక్కువ అని తెలుగు భాషతోటే చదివి ప్రస్తుతం ఉన్నతస్థాయికి చేరుకోగలిగానని చిట్యాల తనను తీర్చి దిద్దినని చిట్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లోన్యాయమూర్తి కుకుడాల లక్ష్మణ్, కుకుడాల గోవర్ధన్, నాలేశ్వరం శంకరం,ప్రమోద సాహితీ ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం,సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, ఏభూషి నరసింహ, సాగర్ల సత్తయ్య, సిలివేరు నరసింహ, నరసింహారెడ్డి మిత్ర బృందం శీలా సత్యనారాయణ, శివకోటి యాదగిరి, ఏనుగు నర్సిరెడ్డి, చెరుపల్లి రఘునాథం, నాంపల్లి శ్యామ్, ఇమ్మడి శ్రీనివాస్, పోకల స్వామి, సిలివేరు కృష్ణ, పి సుదర్శన్ రెడ్డి, రావుల నర్సిరెడ్డి, ఎండి గాలిబ్, సర్దార్ బహదూర్ సింగ్, శివకోటి రమేష్, శీలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డి కి నివాళులర్పించిన

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కడవరకు ఎర్రజెండాను వదలని నిజమైన కమ్యూనిస్టు కా,నల్ల బుచ్చిరెడ్డి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,మల్లం మహేష్ అన్నారు.చిట్యాల మండలం బొంగోని చెర్వు గ్రామంలో ఆదివారం నాడు జరిగిన నల్ల బుచ్చిరెడ్డి సంతాప సభకు వారు హాజరై మాట్లాడారు.సిపియం గ్రామ శాఖ కార్యదర్శి గా, సిఐటియు నాయకుడిగా పనిచేసిన బుచ్చిరెడ్డి సేవలు మరువలేనివి అని కొనియాడారు.ముందుగా బుచ్చిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,ఆడపు రమేష్,ఆవుల క్రిష్టయ్య, బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు నల్ల ప్రమీల, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ అమలుకై యువత పోరాటాలకు సిద్ధం కావాలి

- గంజాయి ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి
- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మధోజ్జు శ్రవణ్ లు పిలుపు
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ మహాసభలలో యువత పాల్గొనండి
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ గ్రామ శాఖ మహాసభలు నూతన కమిటీల ఎన్నిక.



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నిరుద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ అమలుకై యువత పోరాటాలకు సిద్ధం కావాలనీ గంజాయి ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలనీ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ మహాసభలలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మధోజ్జు శ్రవణ్ లు పిలుపునిచ్చారు. స్థానిక రఘునాధపాలెం మండలం గణేశ్వరం గ్రామంలో ఏఐవైఎఫ్ గణేశ్వరం చింతగుర్తి గ్రామాల శాఖ మహాసభలు నిర్వహించడం జరిగింది.ఈ మహాసభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ఇప్పటికే చింతకాని రఘునాధపాలెం కూసుమంచి మండలలలో ఏఐవైఎఫ్ గ్రామ శాఖ మహాసభలు జరిగాయి అన్నిజిల్లా వ్యాప్తంగా కూడా గ్రామ శాఖ మహాసభలు నూతన కమిటీల ఎన్నికలు జరుగుతున్నాయి అన్ని వారు తెలిపారు. నిరుద్యోగ యువకతకు బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని వారు అన్నారు నిరుద్యోగులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ అమలుకై యువత పోరాటాలకు సిద్ధం కావాలనీ గంజాయి ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలనీ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ మహాసభలలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు అనంతరం నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు భాగం ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సోషల్ మీడియా ఇంచార్జీ శివ వెంకన్న రామకృష్ణ శ్రీనివాసరావు ఆశ్రం వీరు బాలాజీ నరేష్ వాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ చేపట్టాలి- నిరుద్యోగ భృతిని చెల్లించాలి

- ఏఐవైఎఫ్ డిమాండ్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను వంచించడం మానుకోవాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తక్షణమే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఆకాశమే హద్దుగా వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలోనూ ప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతిని అందించడంలోనూ పాలకులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హక్కుల సాధన కోసం నిరుద్యోగ యువత అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వాలు ఇప్పటికైనా మొండి వైఖరి వీడాలని హితవు పలికారు లేనిపక్షంలో యువతను సంఘటితం చేసి ఉధృత పోరాటాలతో ప్రభుత్వాల మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు ఉప్పల శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందించిన కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామం ఇటీవలే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉప్పల శివకుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కూరెళ్ళ తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్దం ముత్తమ్మ, ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్,వార్డు సభ్యులు తుమ్మల గూడెం యాదయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి,జనరల్ సెక్రెటరీ గద్దం అశోక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోతె యాదిరెడ్డి, ఉప్పల నరసింహ,నాయకులు భాషబోయిన రాములు, భాషబోయిన బుగ్గయ్య,ఉప్పల మచ్చగిరి,కూరెళ్ళ మణికుమార్, నార్కట్పల్లి మచ్చగిరి,నార్కట్పల్లి యాదయ్య,నార్కట్పల్లి నరసయ్య,భాషబోయిన ప్రశాంత్,ఎరుకల సోమయ్య, భాషబోయిన లచ్చయ్య,ఉప్పల యాదయ్య,ఎల్లంకి సాయిలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లోని మల్లయ్య నగర్ కాలనీలో అధ్యక్షులుగా కాసారం చశీద్రశేఖర్ ఏకగ్రీవం




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** గత రెండు సంవత్సరాల క్రితం హోరాహోరి పోటీలో అధ్యక్షులుగా అత్యధిక మెజార్టీతో కాలనీ వాసులు ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల నుండి మల్లయ్య నగర్ కాలనీ అభివృద్ధి కోసం తన కమిటీ సభ్యుల సహాయ సహకారంతో మున్సిపల్ అధికారులతో, కార్పొరేటర్ తో, ఇంచార్జ్ నాయకులతో అహర్నిశలు కృషి చేసి రా చెరువు నాలా పనులు,సీసీ కెమెరాల ఏర్పాటు,ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ కూడా సాధించి, డ్రైనేజ్,వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతుల విషయంలో ఎప్పటికప్పుడు కాలనీ వాసుల సూచనలు తీసుకుని కమిటీ సభ్యుల ద్వారా కృషి చేయడమే కాక, కాలనీ సభ్యుల సహకారంతో యావత్ బోడుప్పల్ లోనే స్వంత నిధులు సమకూర్చుకొని పిల్లలు, మహిళలు, పెద్దల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని స్వతహాగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకున్న ఘనత మల్లయ్య నగర్ కాలనీ కమిటీకి, కాలనీ కుటుంబ సభ్యులకు దక్కిందని తెలియజేశారు. ఈసారి కాలనీ ఎన్నికల కోసం ఒక ఎన్నికల కమిటీ వేసి ప్రణాళిక పద్ధతిలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి కాలనీ ప్రజలకు 2 నెలల ముందునుంచే తెలియచేస్తూ వచ్చారు. ఈ సందర్భంలో అధ్యక్ష పదవికి ఎవరు పోటీకి రాకపోవడంతో మళ్ళీ కాసారం చశీద్ర శేఖర్ నే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కాసారం చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలనీవాసులు తనపై ఉంచిన నమ్మకానికి, తనపై చూపించే ఆదరాభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక ముందు ముందు కూడా అందరి సహకారం ఇలాగే అందివ్వాలని కోరుకుంటూ, ప్రభుత్వ అధికారులకు మరియు కాలనీవాసులకు మధ్య వారధిగా ఉంటూ కాలనీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తానని తెలియజేశారు.

## అనుమతులు లేకుండా అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో అనుమతులు లేకుండా అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు. తరలిస్తున్నవారిపై కేసు నమోదుచేసిన పోలీసులు.

## పరకాల ఎమ్మెల్యే రేవూరిని మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ పల్లె శ్రీనివాస్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేటి నియోజకవర్గానికి చెందిన పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీపీసీసీ జనరల్ సెక్రటరీ పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆదివారం రోజున ఏఐసీసీ సూచన మేరకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని బూత్ లెవెల్ కమిటి గురించి వివిధ అంశాల గురించి చర్చించినారు.





## పాలడుగు గ్రామంలో రోడ్డు ప్రమాదం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది ఒకరు మృతి చెందారు. వివరాలలోకి వెళ్లితే.. పాలడుగు రాములవారి గుడి దగ్గర వలిగొండ మండలం దుప్పెల్లి గ్రామం మధిర ఎర్రకాల్వకు చెందిన ముక్కెర చంద్రయ్య సర్వీసు రోడ్డును దాటుతుండగా వలిగొండ రోడ్డు వైపు నుంచి అతి వేగంతో దూసుకొచ్చిన హుందాయ్ వెన్యూ కారు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బైక్ ను ఢీకొట్టిన కారు అదుపుతప్పి ఆటోను ఢీకొట్టినది అందులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. మృతదేహాన్నీ పోస్టుమార్టంకు రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి గాయాలైన వారిని108లో సమీపంలోని ఆసుపత్రికి తరలించి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసుకుని వివరాలను సేకరిస్తున్నారు.

## పల్లెర్ల సీనియర్ నాయకుడు సోలిపురం ముత్యం రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెర్ల గ్రామ సీనియర్ నాయకుడు సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్. వీరివెంటా మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, సీనియర్ నాయకుడు కోరే బిక్షపతి,పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## బుచ్చమ్మ కు పూలమాలవేసి నివాళులర్పించిన

దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చౌగోని సైదులు గౌడ్ సతీమణి చౌగోని బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నం, మాజీ ఎంపిటిసి మాచర్ల స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు మాచర్ల శేఖర్, చోగోని అంజయ్య, బొల్లం పురుషోత్తం, చౌగోడు సైదులు, చౌగోని నాగరాజు, చౌగోని ఎల్ల స్వామి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యని కలిసిన మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డితో ఢిల్లికి వెళ్లి వచ్చిన సందర్భంగా బీర్ల ఐలయ్యని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించిన ఐలయ్య అతి త్వరలోనే మండలంలోని ప్రధాన సమస్యలని జిల్లా ఇంచార్జి మంత్రితో,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో మాట్లాడి,సమస్యలని పరిష్కరిస్తానని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,నాయకులు దొంతరబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

## నిమ్మనగర్ లో ఘనంగా పోచమ్మ పండుగ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అబిద్ నగర్ గ్రామపంచాయతీలోని నిమ్మనగర్(నిమ్మతోటబావి)లో ఆదివారం రోజు పోచమ్మ పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిర సత్యనారాయణ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, అబిద్ నగర్,అమ్మనబోలు సర్పంచులు నాయిని అమరావతి రామచంద్ర రెడ్డి, మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్లు సైరెడ్డి కృష్ణారెడ్డి, కోల కృష్ణ,వార్డు మెంబర్లు,సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు బీస కృష్ణంరాజు,పన్నాల నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బీస బిక్షపతి,సామ జాన్ రెడ్డి, బబ్బూరి సత్యనారాయణ,సామ రవిందర్ రెడ్డి,సిద్దారెడ్డి,సాయి రెడ్డి మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి,కాసుల లవన్ రెడ్డి,ఎగమాటి వేణు రెడ్డి,సంగు శ్రీనివాసరెడ్డి,శిగ సాయికుమార్, జంగారెడ్డి ఎగ్గిడి కృష్ణ,కాదూరి ఎల్లేందర్,బోట్ల ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లోని మల్లయ్య నగర్ కాలనీలో అధ్యక్షులుగా కాసారం చశీ ద్రశేఖర్ ఏకగ్రీవం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** గత రెండు సంవత్సరాల క్రితం హోరాహోరి పోటీలో అధ్యక్షులుగా అత్యధిక మెజార్టీతో కాలనీ వాసులు ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల నుండి మల్లయ్య నగర్ కాలనీ అభివృద్ధి కోసం తన కమిటీ సభ్యుల సహాయ సహకారంతో మున్సిపల్ అధికారులతో, కార్పొరేటర్ తో, ఇంచార్జ్ నాయకులతో అహర్నిశలు కృషి చేసి రా చెరువు నాలా పనులు,సీసీ కెమెరాల ఏర్పాటు,ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ కూడా సాధించి, డ్రైనేజ్,వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతుల విషయంలో ఎప్పటికప్పుడు కాలనీ వాసుల సూచనలు తీసుకుని కమిటీ సభ్యుల ద్వారా కృషి చేయడమే కాక, కాలనీ సభ్యుల సహకారంతో యావత్ బోడుప్పల్ లోనే స్వంత నిధులు సమకూర్చుకొని పిల్లలు, మహిళలు, పెద్దల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని స్వతహాగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకున్న ఘనత మల్లయ్య నగర్ కాలనీ కమిటీకి, కాలనీ కుటుంబ సభ్యులకు దక్కిందని తెలియజేశారు.ఈసారి కాలనీ ఎన్నికల కోసం ఒక ఎన్నికల కమిటీ వేసి ప్రణాళిక పద్దతిలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి కాలనీ ప్రజలకు 2 నెలల ముందునుంచే తెలియచేస్తూ



వచ్చారు. ఈ సందర్బంలో అధ్యక్ష పదవికి ఎవరు పోటీకి రాకపోవడంతో మళ్ళీ కాసారం చశీద్ర శేఖర్ నే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కాసారం చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలనీవాసులు తనపై ఉంచిన నమ్మకానికి, తనపై చూపించే ఆదరాభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక ముందు ముందు కూడా అందరి సహకారం ఇలాగే అందివ్వాలని కోరుకుంటూ, ప్రభుత్వ అధికారులకు మరియు కాలనీవాసులకు మధ్య వారసిగా ఉంటూ కాలనీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తానని తెలియజేశారు.

# సిట్రస్ తోటలపై వ్యాధుల ముప్పు – ప్రారంభ దశలోనే చర్యలు కీలకం

**హైదరాబాద్, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్):** ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో బత్తాయి, నిమ్మ తోటలు ప్రస్తుతం పలు ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నాయి. క్షేత్ర స్థాయిలో ఇటీవల నిర్వహించిన పరిశీలనల్లో పొలుసు పురుగు (స్కేల్ ఇన్సక్ట్ ), బంక తెగులు (గుమ్మోసిస్ ), వేరు కుళ్ళు (ఫసరిమ్ డ్రై రూట్ రోట్ ), పల్లాకు (క్లోరోసిస్ ) వంటి వ్యాధులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ వ్యాధుల ప్రభావంతో తోటలు నెమ్మదిగా ఎండిపోతూ రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి.వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మొక్కల్లో కనిపించే లక్షణాలు: ఆకులు కిందకు వాలిపోవడం, మొక్క ఆకృతి మారడం నీరు పోసినా మొక్క వాడిపోయినట్లు కనిపించడం కాండంలో చీలికలు ఏర్పడటం కాండంపై బంక కారడం లేదా నూనె పూసినట్లుగా కనిపించడం ఒక వైపు కొమ్మలు పూర్తిగా ఎండిపోవడం గుబురు పలుచగా మారి కొమ్మలు బయటకు కనిపించడం ఇవి సాధారణంగా కనిపించే లక్షణాలు. వ్యాధి నియంత్రణకు పది రోజుల ప్రత్యేక ప్రోటోకాల్ మొదటి రోజు వ్యాధి సోకిన లేదా అనుమానం ఉన్న మొక్కల ప్రధాన కాండం , కొమ్మలపై ప్రత్యేక మందుల మిశ్రమాన్ని బ్యాటరీ స్ప్రేయర్‌తో పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి. మూడవ రోజు వ్యాధి సోకిన కొమ్మలను ఒక అడుగు లోపలికి కత్తిరించి తొలగించాలి. కాండంపై బంక కారుతున్న ప్రదేశాలను శుభ్రపరిచి రక్షణ పేస్ట్ రాయాలి. అదే రోజు మొక్క పాదులో మందుల మిశ్రమాన్ని నీటితో కలిపి పోయాలి. ఐదవ రోజు తోట మొత్తం పిచికారీ మొక్కల గుబురు, కాయలు మరియు పిందెలపై వ్యాధి నిరోధక మందులతో తోట మొత్తం పిచికారీ చేయాలి. పదవ రోజు పునరుద్ధరణ చికిత్స మొక్క పాదులో మరోసారి మందుల మిశ్రమాన్ని నీటితో కలిపి పోయడం ద్వారా మొక్కలకు శక్తి అందించి వ్యాధి ప్రభావాన్ని



తగ్గించవచ్చు. రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు వ్యాధి సోకిన మొక్కలు, కొమ్మలను వెంటనే తొలగించి కాల్చివేయాలి తోటలోకి అడవి జంతువులు రాకుండా కంచెలు ఏర్పాటు చేయాలి మొక్కల గుబురులో జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి ప్రధాన కాండానికి 23 అడుగుల ఎత్తు వరకు బోర్డో మిశ్రమం పూత వేయాలి నీరు పోసేటప్పుడు కాండానికి తగలకుండా డబుల్ రింగ్ పద్ధతిలో ఇవ్వాలి తోటను తరచూ పరిశీలిస్తూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చర్యలు తీసుకోవాలి. త్వరిత చర్యలతో నష్టం తగ్గింపు క్షేత్ర పరిశోధనల ప్రకారం, వ్యాధి సోకిన మొక్కలకు మొదటి, ఐదవ, పదవ రోజుల్లో సరైన చికిత్స అందిస్తే మొక్కలు కోలుకునే అవకాశాలు ఎక్కువగా వుంటుంది. రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే తోటల ఉత్పత్తి మరియు దిగుబడి మెరుగుపడే అవకాశం ఉంటుంది. వ్యాధులు వేగంగా వ్యాపిస్తున్న ఈ పరిస్థితిలో రైతులు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చర్యలు తీసుకుంటే తోటలను కాపాడుకోవడం సాధ్యమవుతుంది. డాక్టర్ రామిశెట్టి శివశంకర్ స్వతంత్ర పరిశోధకుడు మరియు చైర్మన్ & ఫౌండర్, డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో ఇరుమ్మ ఇళ్లు నూతనంగా నిర్మాణం చేపట్టిన ఏర్కొండ శంకర్ శిరీష దంపతుల నూతన గృహ ప్రవేశంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ,,పూజలు నిర్వహించి దంపతులను సన్మానించారు..బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,వార్డు సభ్యులు పాల్గొన్నారు..సర్పంచ్ దంపతులను,అతిథులను, వార్డు సభ్యులును శంకర్ దంపతులు శాలువాలతో సన్మానించారు.





## పోచమ్మ అమ్మవారి ఉత్సవాల్లలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం అభిద్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని నిమ్మనగర్ లో శ్రీ పోచమ్మ అమ్మవారి ఉత్సవాల్లలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరావతి రామాచంద్రారెడ్డి, యువజన నాయకుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పల్లపు బుద్ధుడు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుమ్మడ్ల గ్రామం లో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు పల్లపు బుద్ధుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఇటీవల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తీసుకొచ్చిన అయ్యప్పస్వామిమహాప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వార్డ్ మెంబర్లు జన్నపాల శ్రీను, ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, మేడబోయిన శ్రీను, కురపాటి లింగయ్య, మర్రి రమేష్, గంగాపురం వెంకటేశం, గోపగోని సత్తయ్య మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీతో కూడిన నిత్యవసర సరుకులు అందించాలి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రేషన్ షాపుల ద్వారా కేవలం బియ్యం మాత్రమే కాకుండా ఇతర నిత్యావసర సరుకులు సబ్సిడీతో అందించాలని డిఎస్ఓ శ్రీనివాసులకు వినతిపత్ర రూపంలో కోరిన పి వై ఎల్ నాయకులు. రేషన్ కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించాలని, తూకాలలో మోసం జరగకుండా, కార్డుదారుల పట్ల డీలర్లు మర్యాదగా వ్యవహరించాలని, కొంతమంది రేషన్ డీలర్లు ఇతర వస్తువులు కొంటేనే రేషన్ బియ్యం ఇస్తామన్న విషయం మా దృష్టికి వచ్చిందని ఈ విషయాలపై డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అలాగే డీలర్ల వద్ద పనిచేసే వారికి నెలంత పని కల్పించి నెల మొత్తం వేతనం అందించాలని కోరడం జరిగిందని పివైఎల్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బి ఎస్ కృష్ణ, కొల్లూరు భీమేష్, నగర నాయకులు రాజు, సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.